GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 341 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం : ఆగస్టు-03-2024 | పేజీలు : 3

## రేషన్ కుంభకోణం కేసులో టిఎంసి నేత అరెస్ట్

**టి మీడియా, ఆగస్టు 2,కోల్‌కతా :**



రేషన్ కుంభకోణం కేసులో తృణమూల్ కాంగ్రెస్ నేత అనిసార్ రెహమాన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్ట్ చేసినట్లు శుక్రవారం ఓ అధికారి తెలిపారు. నార్త్ 24 పరగణాల జిల్లాలోని బ్లాక్ అధ్యక్షుడైన అనిసార్ రెహమాన్, అతని సోదరుడినిగురువారం కోల్‌కతా కార్యాలయంలో సుమారు 14 గంటల పాటు ఇడి విచారించింది. అనంతరం అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ పంపిణీ కుంభకోణంలో రెహమాన్, అతని సోదరుడు అరెస్టయ్యారు. వైద్య పరీక్షల అనంతరం వారిని సిటీ కోర్టులో హాజరుపరుస్తామని ఆ అధికారి తెలిపారు. ఇదే కేసులో అరెస్టయిన అటవీ శాఖ మాజీ మంత్రి జ్యోతిప్రియోకు రెహమాన్ అత్యంత సన్నిహితుడని అన్నారు.రైస్‌మిల్ యజమాని, మంత్రి మరో అనుచరుడు బారిక్ బిస్వాస్‌కు కూడా సమన్లు జారీ చేశామని ఆ అధికారి పేర్కొన్నారు. మంగళవారం బిస్వాస్‌కు చెందిన నివాసం, రైస్‌మిల్లులో సోదాలు జరిపామని, రూ. 40 లక్షల నగదు, యుఎఇలోని ఆస్తులలో ఆయన పెట్టుబడులకు సంబంధించిన కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

# పాలనపై రేవంత్ మార్క్...

- ముచ్చర్లలో అంతర్జాతీయ ప్రమాణాల స్టేడియం
- సిట్ టు రైట్' హక్కు కల్పిస్తాం
- అసెంబ్లీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- తెలంగాణ జాబ్ క్యాలెండర్ విడుదల
- ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి భట్టి

**టీ మీడియా, ఆగస్టు2,హైదరాబాద్ బ్యూరో:**

2004లో కాంగ్రెస్ కి చెందిన నాటి సీఎం వైస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రం లొ తన దైన మార్క్ ను పాలన లొ చూపారు.ఇంచుమించూ అదే స్థాయి లొ తెలంగాణ లొ సీఎం గ ఉన్న రేవంత్ రెడ్డి పాలన పై తన దైన మార్క్ చూపిస్తున్నారు. అన్నీ వర్గాల సమతుల్యం పాటిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగ నియామకాల నుంచే ఎస్సీ ఉపకులాల వర్గీకరణను అమలు చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్స్‌ను కూడా తీసుకొస్తామని అసెంబ్లీ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు 25 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వర్గీకరణ కోసం ఢిల్లీకి మంత్రులను పంపి న్యాయ నిపుణులతో చర్చించాం. సుప్రీంకోర్టులో పార్టీ పక్షాన బలమైన వాదనలను వినిపించాం. ఈ విషయమై సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడం హర్షణీయం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలంటూ ఇదే అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెడితే నన్ను, నాటి ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను అప్పటి ప్రభుత్వం బహిష్కరించింది. గత ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళతామని చెప్పి మాదిగలను మోసం చేసింది.దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి ఏబీసీడీ వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. అన్ని రాష్ట్రాలకంటే ముందుగానే తెలంగాణలో వర్గీకరణను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం చేపడుతున్న ఉద్యోగ నియామకాల్లోనూ వర్గీకరణను అమలు చేస్తాం. దీనికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తాం. వర్గీకరణకు ఏకాభిప్రాయంతో అంతా సంపూర్ణంగా సహకరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ కోరారు.

## ప్రస్తుత జాబ్ నోటిఫికేషన్ల నుంచే ఎస్సీ వర్గీకరణ అమలు





### సిట్ టు రైట్' హక్కు కల్పిస్తాం

సెక్యూరిటీ గార్డులు, ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు, పోలీస్ హొంగార్డులకు సిట్ టు రైట్ కూర్చునే హక్కు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.. ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు రోజుకు 10 నుంచి 12 గంటల నిలబడి విధులు నిర్వహిస్తున్నారని, ఈ విషయంలో వారికి ఉపశమనం కలిగేలా పని వేళలో వారికి కూర్చునే హక్కు కల్పించాలనే ప్రతిపాదనపై సభలో సీఎం స్పందిస్తూ, ప్రస్తుతం ఈ విధానం దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులో అమలు అవుతున్నందునా అక్కడ ఉన్న విధివిధానాలను పరిశీలించి సాధ్యాసాధ్యాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.కాగా, సీఎం స్పందనతో లక్షలాది మంది ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. పని వేళలో కనీసం కూర్చోవడానికి సైతం అనుమతి లేక కుటుంబ పోషణ కోసం గంటల తరబడి నిల్చోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం గనుక సానుకూల నిర్ణయం తీసుకుంటే ఇన్నాళ్లు పడుతున్న తమ బాధలకు విముక్తి కలుగుతుందనే సంతోషం ఈ తరగతి ఉద్యోగులలో వ్యక్తం అవుతున్నది.తెలంగాణకు పేరు తెచ్చిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. టీమ్ ఇండియా క్రికెటర్ మహమ్మద్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శాసనసభలో ఆయన ప్రకటన చేశారు. అనంతరం క్రీడా రంగానికి సంబంధించిన పలు సవరణ బిల్లులను సభలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. వీటికి మద్దతు తెలపాలని ప్రతిపక్షాలను ఆయన కోరారు.

### ముచ్చర్లలో అంతర్జాతీయ ప్రమాణాల స్టేడియం

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ముచ్చర్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియం నిర్మించడానికి బీసీసీఐ ని కోరినట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో స్పోర్ట్స్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్టేడియం నిర్మించే బాధ్యత బీసీసీఐదే అని చెప్పారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు ముగిశాయన్నారు. కావాల్సిన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు.

### క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

క్రీడాకారులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. క్రీడల్లో రాణించేవారికి ప్రోత్సాహకాలను ఇస్తామన్నారు. స్పోర్ట్స్ కోసం రూ.361 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ప్రతి మండలానికి ఒక మినీ స్టేడియం నిర్మిస్తామన్నారు. ఇంటర్ పాసైన భారత క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇస్తున్నామని ప్రకటించారు. అలాగే బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూపు-1 స్థాయి అధికారిగా నియమిస్తామని చెప్పారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో స్పోర్ట్స్ ప్రత్యేక పాలసీ బిల్లు తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక పాలసీలో సమగ్రంగా వివరాలు పొందుపరుస్తామన్నారు.

### జాబ్ క్యాలెండర్ విడుదల

ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం శుక్రవారంజాబ్ క్యాలెండర్ 2024-25ను విడుదల చేసింది. మొత్తం 20 రకాల ఉద్యోగాలకు సంబంధించి రిక్రూట్‌మెంట్ వివరాలను ఇందులో పొందుపరిచింది. ఇందులో జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు, పరీక్ష నిర్వహించే బోర్డు, ఉద్యోగ అర్హతలు.. వంటి తదితర వివరాలను పొందుపరిచారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క ఈ రోజు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు.

3 లో..

## ధరణితో రైతులు అష్టకష్టాలు .. మంత్రి పొంగులేటి

- గుంట భూమిని కూడా అమ్ముకోలేని దుస్థితి
- అందుకే మార్పులు చేస్తున్నాం..
- భూమాతగా పేరుకూడా మారుస్తున్నాం
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి..

**టి మీడియా, ఆగస్టు 2,హైదరాబాద్**



గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, గుంట భూమి కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని మంత్రి పొంగులే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో పొంగులేటి నేడు ధరణి పై మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుంది అని విశ్వాసంలో ఉన్నారు ప్రజలు అన్నారు.ధరణి నీ ఐఎల్ ఎఫ్ కంపనీకి అప్పగించారని మండిపడ్డారు. ఆ కంపనీ కొన్ని కారణాలతో.. సింగపూర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగపూర్ కంపనీ కి తెలంగాణ భూములు తాకట్టు పెట్టారు కేసీఆర్ అని మండిపడ్డారు. డిఫాల్ట్ కంపనీ కి ధరణి పోర్టల్ అప్పగించారని అన్నారు. బీఆర్ఎస్ చేసిన నిర్వాకంతో రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఇద్దరు వ్యక్తులు కూర్చొని చేసిన చట్టం ధరణి అన్నారు. ఆల్ ఇన్ వన్ గా చెప్పుకున్న పెద్దాయన చేసిన నిర్వాకం ఇది అని తెలిపారు. .. 2014 లో ధరణి తెచ్చారు కేసీఆర్ అన్నారు. కొండ నాలుక కి మందు వేస్తే%ౌ%ఉన్న నాలిక పోయినట్టు ఉంది ధరణి అని అన్నారు.ధరణి పేరుతో దగా చేశారు అన్నది నిజం అని అన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రం.. దృతరాష్ట్ర కౌగిలో ఇరుక్కుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. మంచి ఎవరు చేసినా ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అంటూ ఇందిరమ్మ ని ఇప్పటికి గుర్తు పెట్టుకుంటున్నారని అన్నారు. 1973లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తీసుకొచ్చి పేదలకు భూములు పంపిణీ చేసిందన్నారు. వైఎస్ హయాంలో బీడు భూములకు పట్టాలు ఇచ్చారన్నారు . భూ సంస్కరణలతో విప్లవాత్మక మార్పులు తెస్తామని అనేక మంది చెప్పారని.. ఇవాళ ఎక్కడ చూసినా భూ సమస్యలే కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ భూసంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు పొంగులేటి. . పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా భూసంస్కరణలు చేపట్టారన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిచిన భూదాన ఉద్యమం ఇక్కడే పుట్టిందన్నారు. 1973లో కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ చట్టం తెచ్చి పేదలకు భూములను పంచిందని గుర్తు చేశారు.

## ఎంత పెద్ద ఆపదొచ్చినా.. చదువులు ఆగకూడదు

- సహాయక శిబిరాలకు ఉపాధ్యాయులు
- కుటుంబాలను కోల్పోయిన ఒంటరైన వారికి ప్రత్యేక శిబిరాలు
- వయనాడ్‌లో పినరయి పర్యటన
- అధికారులతో భేటీ...పార్టీలతో అఖిలపక్ష సమావేశం

**టి మీడియా, ఆగస్టు 2,వయనాడ్ :**

విపత్తు ముంచెత్తినా..కొండంత విషాదం ఆవరించినా పిల్లల చదువులు ఆగిపోకూడదని, విద్య కొనసాగాల్సిందేనని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. సహాయక శిబిరాల వద్దకే ఉపాధ్యాయులను పంపాలని, మహా విలయానికి చలించిపోయి.. మానసికంగా కృంగిపోయిన బాధితులకు మనోధైర్యం నింపి కుదుటపడేలా నిపుణులతో కౌన్సిలింగ్ చేపట్టాలని నిర్దేశించారు. భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి మరుభూమిలా మారిన వయనాడ్‌లోని ప్రభావిత ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో ఏరియల్ సర్వే కూడా చేపట్టారు. విధ్వంసాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన క్యాబినెట్ సహచరులతో కలిసి అధికారులతో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సహాయ, పునరావాస చర్యలపై ఆరా తీశారు. ఆ తర్వాత అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కుటుంబసభ్యులందరినీ కోల్పోయి ఏకాకులుగా మిగిలిన వారి కోసం వయనాడ్‌లో ప్రత్యేకంగా సహాయ శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. శిబిరాలలో ఉన్న వారి ప్రశాంతతను కాపాడేందుకు ప్రవేశాలపై ఆంక్షలు విధిస్తామని చెప్పారు. 'సందర్శకుల పేర్లను నమోదు చేసేందుకు జిల్లా అధికారులు రిసెప్షన్ డెస్కులు ఏర్పాటు చేస్తారు. సమావేశాలు, ఇంటర్వ్యూలకు ఉమ్మడి ప్రదేశం ఉంటుంది. శిబిరాలలోకి కెమేరాలను అనుమతించం' అని తెలిపారు. కుటుంబసభ్యులు, బంధువులు, నివాసాలు, జీవనోపాధి%ౌ%వీటన్నింటినీ కోల్పోయిన వారి కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. జరిగిన విధ్వంసం నుండి తేరుకునేందుకు, మానసిక ఆరోగ్యం కుదుటపడేందుకు బాధితులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తామని, వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని చెప్పారు. బయట నుండి శిబిరాలలోకి ఆహారం, దుస్తులు, ఇతర సామగ్రిని అనుమతించబోమని స్పష్టం చేశారు. అవన్నీ జిల్లా అధికారుల ద్వారానే బాధితులకు అందుతాయని తెలిపారు.

సహాయ శిబిరాలకు ఉపాధ్యాయులను పంపి, విద్యార్థుల చదువులు దెబ్బతినకుండా చూస్తామని పినరయి చెప్పారు. బాధిత ప్రాంతాలలో



అంటువ్యాధులు ప్రబలకుండా చూడడమే తన ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. చలియార్ నదిలో ఇంకా మృతదేహాలు కొట్టుకువస్తూనే ఉన్నాయని తెలిపారు. ఇరువజంజిపుజా నదిపై ఉన్న బ్రిడ్జి కూలిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని, అయితే నదిపై బెయిలీ బ్రిడ్జిని సైనికులు నిర్మించడంతో పరిస్థితి చక్కబడిందని చెప్పారు. శిథిలాలను తొలగించే పని పూర్తి కావడానికి వారాలు లేదా నెలలు పట్టవచ్చునని అన్నారు. గాలింపు చర్యలు పూర్తయిన తర్వాత బాధితులకు పునరావాస పథకాన్ని ఖరారు చేస్తామని తెలిపారు. వయనాడ్‌లో కార్యక్రమాలను క్యాబినెట్ సబ్ కమిటీ పర్యవేక్షిస్తుందని పినరయి ప్రకటించారు.

కాగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ కూడా వయనాడ్‌లోని చూరల్‌మాల ప్రాంతాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

### నాన్న చనిపోయిన రోజు అంతటి ద్ణుఖం వేసింది : రాహుల్

తన తండ్రి చనిపోయిన నాటి రోజు ఎంత ద్ణుఖం వేసిందో వయనాడ్ విషాద ఘటనతో అంతే ద్ణుఖం వేసిందని పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బాధితులను పలకరిస్తుంటే తనకు నాటి విషాదామే మదిలో మెదిలిందన్నారు. చాలా మంది మొత్తం కుటుంబాన్ని కోల్పోయారని, వారి బాధ చెప్పడానికి మాటలు చాలడం లేదని రాహుల్ చెప్పారు. ఈ విషాద సమయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేదని, దేశం మొత్తం వయనాడ్‌కు, కేరళకు తోడుగా నిలువాల్సిన సమయమిది అని ఆయన అన్నారు. ఇక్కడి ప్రజానీకానికి తాను, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ శ్రేణులు అందరం సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇలాంటి విపత్తులను నివారించడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అత్యవస్యమని ఆయన చెప్పారు.



## ఇండియన్ ఆర్మీలో మహిళా హీరోగా మేజర్ సీత

**టి మీడియా, ఆగస్టు 2,ముండక్కై:**

చౌరల్మాల, ముండక్కైలను కలుపుతూ సైన్యం నిర్మించిన బెయిలీ బ్రిడ్జి నిర్మాణానికి నాయకత్వం వహించిన ఇంజనీరింగ్ బృందంలో మేజర్ సీతా షెల్కే ఏకైక మహిళా అధికారి. మహారాష్ట్రకు చెందిన వ్యక్తి. గతంలోనూ ఇలాంటి నిర్మాణ పనులు చేసిన అనుభవజ్ఞుడైన అధికారి. ఆర్మీ రెస్క్యూ ఫోర్స్ కేరళ, కర్ణాటక సబ్ ఏరియాస్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీఓసీ) మేజర్ జనరల్ వీటీ మాథ్యూ నేతృత్వంలోని బృందం బెంగళూరు నుంచి చురల్మాల చేరుకుంది. అలప్పుజకు చెందిన మేజర్ అనీష్ మోహన్ వంతెన నిర్మాణాన్ని పర్యవేక్షించారు.కొండచరియలు విరిగిపడటంతో ముండక్కై వద్ద వంతెన కూలిపోయి%ౌ% ముండక్కై, చౌరల్మాల మధ్య కనెక్షన్ తెగిపోయింది. దీంతో సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోలేకపోయారు. బెయిలీ బ్రిడ్జి రాకతో సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజినీరింగ్ గ్రూప్ (ఎంఈజీ) ఈ వంతెనను నిర్మించింది. సైన్యానికి సాంకేతిక సహాయం అందించే విభాగం ఇది. వంతెనల నిర్మాణం, సైన్యానికి మార్గం సుగమం చేయడం, మందుపాతరలను గుర్తించడం, నిర్వీర్యం చేయడం వంటి పనులను ఎంఈజీ చేస్తుంది.ముందుగా మేజర్ అనీష్, కొందరు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వర్షాలు, స్థలాభావం, సరుకులరవాణాలో ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. 190 అడుగుల పొడవైన ఈ వంతెన నిర్మాణం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైంది. ఈ బృందంలో ఇంజినీర్లు సహా 160 మంది ఉన్నారు. 24 టన్నుల బరువును మోయగల సామర్థ్యం కలిగిన ఈ వంతెన నిర్మాణం పూర్తికావడంతో సహాయక చర్యలకు అవసరమైన భారీ యంత్రాలను ముండక్కైకి తరలించారు.బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన సామగ్రిని ఢిల్లీ, బెంగళూరు నుంచి తెప్పించారు. ఢిల్లీ నుంచి కన్నూర్ విమానాశ్రయానికి తీసుకొచ్చిన సరుకులను ట్రక్కుల్లో వయనాడ్ కు తీసుకొచ్చారు. మంగళవారం రాత్రికి మొదటి విమానం వంతెన నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని డెలివరీ చేసింది. బుధవారం సాయంత్రం కన్నూర్ చేరుకున్న రెండో విమానంలోని సామగ్రిని రాత్రికి 15 ట్రక్కుల్లో చూరమాల తీసుకువచ్చారు. వీటితో పాటు సామగ్రిని కూడా బెంగళూరు నుంచి భూమార్గం ద్వారా చూరమాల వరకు తరలించారు. బ్రిడ్జి నిర్మాణం తర్వాత కూడా ఎంఈజీ బృందం అత్యవసర సేవల కోసం సంఘటనా స్థలంలోనే వుంది.

## పథకాలు ద్వారా అత్యుత్తమ ఫలితాలు

- మహిళా-శిశు సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

**టీ మీడియా, ఆగస్టు 2,అమరావతి :**

పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశు మరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామఅతం, అమఅత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని%ౌ%అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దఅష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రేడేషన్లో కూడా



పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని%ౌ%వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఈఎమ్ఐ కట్టలేదని... కొడుకుని బంధించిన రికవరీ ఏజెంట్స్

**టి మీడియా, ఆగస్టు 2,విజయనగరం:**




జిల్లాలో ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్స్ ఆగడాలు రోజురోజుకి మితిమీరిపోతున్నాయి. సమయానికి ఈఎమ్ఐ కట్టడం లేదంటూ నిత్యం ఎక్కడో చోట దాష్టీకానికి తెగబడుతూనే ఉన్నారు. తాజాగా వేపాడ మండలం అరిగిపాలెంలో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్స్ ఆగడాలు సంచలనంగా మారాయి. అరిగిపాలెంకి చెందిన కాపుగంటి సన్యాసిరావు, రాజేశ్వరి దంపతులు తమ గ్రామంలో బ్రతుకుదెరువు కోసం ఒక చిన్న దుకాణం పెట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. అందుకోసం ఎస్ ఎమ్ ఎఫ్ జి గ్రామశక్తి అనే ప్రైవేట్ ఫైనాన్స్‌ని అప్పు కోసం ఆశ్రయించారు.అక్కడ నిబంధనల ప్రకారం లక్ష ఇరవై వేల రూపాయల నగదు అప్పుగా తీసుకున్నారు. అందుకుగాను ప్రతినెల ఏడు వేల రూపాయలు ఈఎమ్ఐ రూపంలో అప్పుగా తిరిగి చెల్లించాలి. కంపెనీ నిబంధన

మిగతా 3లో..

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా బుక్కైన ఎస్ఐ

**టీ మీడియా, ఆగస్టు 2 ,వరంగల్ :**




ఈమధ్య స్పీడ్ పెంచిన ఏసీబీ అధికారులు లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారులపై కొరడా ఝులిపిస్తున్నారు. తాజాగా వరంగల్ జిల్లాలో మరో ఎస్ఐ లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. ఏసీబీ అధికారులకు రెడ్హ్యాండెడ్‌గాపట్టుబడ్డాడు.ఇందుకుసహకరించినకానిస్టేబుల్స్ తోసహా ఆ ఎస్ఐని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు.స్టేషన్ లోనే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా బుక్కైన ఖాకీ.. ఏసీబీ వలలో ఎస్ఐఈమధ్య స్పీడ్ పెంచిన ఏసీబీ అధికారులు లంచాలకు రుచి మరిగిన అవినీతి

3లో..

# మంత్రి నిమ్మల రామానాయుడుకి ఘన స్వాగతం

**టీ మీడియా, ఆగస్టు2,పెద్ద దోర్నాల :**
పెద్దదోర్నాలోని పున్నమి రెస్టారెంట్ లో.జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దోర్నాలవచ్చిన సందర్భంగా మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్. గూడూరు ఎరిక్షన్ బాబు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.
సమాజంలో నీ ఓటు తెచ్చిన మార్పు.. పెన్షన్ కోసం వృద్ధుల మరణాలు లేవు.. శవ రాజకీయం లేదు... సచివాలయాల్లో, బ్యాంకుల్లో పడిగాపులు లేవు.. పెన్షన్లను అడ్డు పెట్టుకుని, రాజకీయం చేసి, వృద్ధులని చంపేసి, శవ రాజకీయం చేసింది నాటి జగన్ రెడ్డి ప్రభుత్వం. నేడు కూటమి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు ఏమీ లేవు. నారాచంద్రబాబు పాలనసమర్ధవంతమైన పాలన మాత్రమే కనిపిస్తుంది. కేవలం నాలుగు గంటల్లోనే రాష్ట్రంలో 80% పెన్షన్ల పంపిణీ సాఫీగా జరిగిపోయింది. ఎక్కడా దివ్యాంగులతో రాజకీయం, వృద్ధులతో శవ రాజకీయం లేదు. ఒక



అసమర్ధుడు చేసే శవ రాజకీయానికి, ఒక సమర్ధుడు చేసే పరిపాలనకి తేడా, నేడు జరుగుతున్న పెన్షన్ల పంపిణీ చేస్తున్నమన్నారు. త్వరలోనే శ్రీ పులుసుబ్బ వెలుగొండ ప్రాజెక్ట్ పర్యటన ఉంటుందని ఆయన తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని. ఒక దివ్యాంగుడు వై.చె ర్లపల్లి గ్రామానికి చెందిన జి గురవయ్య కలిసి పూలమాలతో స్వాగతం పలికాడు. జన వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి దివ్యాంగుడు స్కూటీ మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నీకు మంజూరు అయ్యేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. .. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్. ఏరువ మల్లికార్జున్ రెడ్డి. బట్టు సుధాకర్ రెడ్డి. జనసేన కన్వీనర్ కేతి. మురళి. కమ్మ వెంకటేశ్వర్లు పండు. బిజెపి కన్వీనర్ సురవరం గడ్డి వీరారెడ్డి .అంబటి వీరారెడ్డి. రావికింది సుబ్బరత్నం. దొడ్డ శేషాద్రి. ఈదర మల్లయ్య. షేక్. మా బు..కర్రెవుల రాజేంద్ర. పి. చిన్న వెంకటేశ్వర్లు చంటి. షేక్ . మంజూర్. పటాన్. మహమ్మద్ ఖాన్. డీకే రఫీ. టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## పెంగోలిన్ వన్య ప్రాణి లభ్యం

**టీ.మీడియా,ఆగస్టు 2,పెద్ద దోర్నాల :**



ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్ట్ జోన్ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణపరిధి లోని సుజీట్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో (పెంగోలిన్ అటవీ వన్యప్రాణి) ఉన్నట్లు కళాశాల సిబ్బంది సమాచారం ఇవ్వడంతో మార్కాపురం అటవీ శాఖ డిడి విగ్నేష్ అప్పావ్ ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు రిస్క్యూ టీం, మార్కాపురం ఎఫ్ఆర్ఓబి,వరప్రసాద్ స్నేక్ రెస్క్యూ టీం,నిరంజన్, బీట్ ఆఫీసర్ రవికుమార్ పెంగోలిన్ అటవీవన్య ప్రాణిని స్వాధీనం చేసుకున్నారు, ఈ క్రమంలో అటవీశాఖ డిడి విగ్నేష్ అప్పావ్ పెద్ద దోర్నాల లోని అటవీ శాఖ కార్యాలయంలోమాట్లాడుతూ ఈ పంగోలిన్ అనే వన్యప్రాణి సాధారణంగా అటవీ ప్రాంతంలోనే నివసిస్తూ ఉంటుందని గ్రామాలలోకి రావడం అరుదని మరల ఈ అరుదైన పంగోలిన్ అని ఉన్న ప్రాణిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెట్టడం జరుగుతుందని మీడియాకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అటవీ శాఖ డి డి విఘ్నేశ్ అప్పావ్, కొర్రప్రోలు ఎఫ్ఆర్ఓప్రసన్న జ్యోతి,మార్కాపురం ఎఫ్ఆర్ఓ బి,వరప్రసాద్ స్నేక్ రెస్క్యూ టీం నిరంజన్, బీట్ ఆఫీసర్ రవికుమార్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించిన

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**



మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రతి ఫ్రై డే డ్రై లో భాగంగా శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 5వ వార్డు, 18 వ వార్డుల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి, ఆశా వర్కర్లు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తుండగా జిల్లా కలెక్టర్ సైతం డ్రై డే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి చిప్పలు, పాత కుండలు, పాత టైర్లు ఇంటి ప్రాంగణంలో లేదా ఇంటి పై కప్పు పై పడేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుంది. స్వచ్ఛమైన నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక దోమలు లార్వా పెట్టీ వ్యాప్తి చెందుతాయని, ఒకసారి డెంగ్యూ లాంటి వ్యాధి వస్తె లక్షల్లో ఖర్చు చేసుకోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుందని కలెక్టర్ వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. తమ ఇంటి పరిసరాల్లో పాత వస్తువులు లేకుండా చూసుకోవడం, నిలువ నీరు ఎక్కడ ఉండకుండా డ్రై డే రోజు పని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుండి తమకు తాము కాపాడుకోవచ్చని అందుకే ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రై డే ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఆదేశాలు జారి చేసిందన్నారు. వచ్చే సోమవారం నుండి స్వచ్చదనం, పచ్చదనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జడ్పి సి. ఈ ఓ యాదయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## విరిగిపడిన విద్యుత్ స్తంభం- పట్టించుకోని అధికారులు

**టీ మీడియా, ఆగస్ట్ 2,పెద్ద దోర్నాల :**
దోర్నాల మండలం లోని కీర్తిశేషులు వెచ్చ సుబ్బారావు వీధిలో నాగ తేజ హెయిర్ కటింగ్ సెలూన్ వద్ద గత రెండు రోజుల క్రితం విద్యుత్ స్తంభం విరిగిపడిరోడ్డుకి అడ్డంగా ఉండటంతో స్థానికులు భయాందోళన, చెందుతున్నారు, విద్యుత్ అధికారులు స్పందించి వీధిలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు, విద్యుత్ స్తంభం విరిగిపడి రెండు రోజులు గడుస్తున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని, వర్షాలు పడి విద్యుత్ స్తంభం విరగటంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వాపోయారు, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు నిర్వహించాలి.

## ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యలు పరిష్కరించాలి

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ శాఖ విజయం వనపర్తి బిజెపిపట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఒకటి తిరుమల గుట్టకు రెండు కోట్ల రూపాయలు వనపర్తి ఎమ్మెల్యే రెండు కోట్ల రూపాయలు దాదాపు సాంక్షన్ చెప్పడం జరిగింది. రెండు ఆర్టిసి ఉచిత ప్రయాణం అని చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కి మహిళలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వానికి వనపర్తి ఆర్టీసీలో సులబ్ కాంప్లెక్స్ టాయిలెట్లు వెంటనే కట్టించాలని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము కోరడం జరిగింది. డిఎం స్పందించి రెండు రోజుల్లో మహిళలకు మంచినీటి వ్యవస్థ టాయిలెట్లు భూమి పూజ కార్యక్రమానికి పర్మిషన్ వచ్చిందని తెలియజేయడం జరిగింది. బచ్చురామ్ ఆధ్వర్యంలో మూడవది వనపర్తి పట్టణంలో రోజురోజుకు రద్దీ పెరుగుతున్న దృశ్యం చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దాంట్లో భాగంగా కమిషన్ 10 రోజులలో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వనపర్తి మున్సిపల్ కమిషనర్ కి వార్డు నాయకులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 26 వార్డ్ టీచర్స్ కాలనీ సమస్యల పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గతంలో కాలనీలో వేసిన సిసి రోడ్లు అక్కడక్కడ గుంతలు పడి పూర్తిగా పాడైపోయాయి అయ్యాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడి వేకిల్స్ పాడైపోతున్నాయి. అలాగే కాలనీలో వీధి కుక్కల స్వైరవిహారం, ఎక్కువైంది. బాటసారులు,చిన్నపిల్లల పై వెంటపడి దాడులు చేస్తున్నాయి.గతంలో ఏర్పాటు చేసిన ఏర్పాటుచేసిన వీధి దీపాలు అక్కడక్కడ పనిచేయడం లేదు కొన్ని చోట్ల అసలు లేవు. వర్షాల కారణంగా కాలనీలో ఖాళీ ప్రదేశాలలో పిచ్చి చెట్లను తొలగించడానికి



జేసిబీని ఇవ్వాలని కోరారు. దోమలు నివారణకు మురికి కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కోరుచున్నాము.గళంలో కలెక్టర్ సిగ్నల్ ఏర్పాటు లని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ పై సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి శాఖ తరపున డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.గతంలో లాగా 8:20 గంటల నిమిషాలకు వనపర్తి నుండి కల్వరాల కు బయలుదేరే బస్సు రద్దు చేయడం వల్ల ప్రయాణికులు, విద్యార్థుకు,ఉపాధ్యాయుల సౌకర్యార్థం గతంలో లాగా యధావిధిగా వనపర్తి నుండి మెట్టుపల్లి, దవజీపల్లె, దొండాయపల్లి, మాదాపురం, బుసిరెడ్డిపల్లి, కల్వరాల వరకు గతంలో కరోనాకు ముందు ఉదయం 8:20 గంటలకు బయలుదేరేది కరోనా అనంతరం ఆ బస్సును రద్దు చేయడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, 30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందుల అవుతున్నారు. కావున గతంలో లాగా తిరిగి ఆ బస్సును పునరుద్ధరించాలని కోరారు.ఈ పై సమస్యను వెంటనే పరిష్కరించే విదంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ తరపు నుంచి డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ , పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత యాదవ్, సరోజా యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము శామ్యూల్, బాబురావు, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు జ్ఞానేశ్వర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ప్రిన్సిపాల్ ను సన్మానించిన అధ్యాపక బృందం

**టీ మీడియా, ఆగస్టు 2, గోదావరిఖని ప్రతినిధి:**
గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పనిచేసిన ప్రిన్సిపల్ మాధవి బదిలీపై మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు వెళ్ళనున్నారు. ఖని ప్రభుత్వ కళాశాలలో తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందజేశారన్నారు. నిరుపేద విద్యార్థులకు సొంత ఖర్చులు, అధ్యాపకుల సహకారంతో మధ్యాహ్న భోజనం పథకాన్ని చేపట్టి విజయవంతం చేసి ఆకలితో కళాశాలకు హాజరవుతున్న విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టి విద్యను అందించారు. నిత్యం పర్యవేక్షణ ఉంటూ విద్యార్థులను ఉన్నతులుగా రాణించే దిశగా ప్రయత్నించారు.కళాశాల అధ్యాపకులు బదిలీపై వెళ్తున్న కళాశాల ప్రిన్సిపల్ మాధవి దంపతులను శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మాధవి చేసిన సేవలను గుర్తుచేసుకొని అధ్యాపకులందరూ కన్నీటి పర్యంతమయ్యారు. అదేవిధంగా ఫిజిక్స్ లెక్చరర్ శ్రీధర్, కామర్స్ లెక్చరర్ హస్మత్ అలీ బదిలీపై వెళ్తున్నందుకు వీరిని అధ్యాపక బృందం సన్మానించారు.



## గడ్డ బస్వాపూర్ లో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**టీ మీడియా, ఆగస్టు 2, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం గడ్డ బస్వాపూర్, అంగన్వాడి కేంద్రంలో టీచర్ వెనమ్మ, ఆధ్వర్యం లో తల్లి పాల వారోత్సవాల ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పంచాయితీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్, లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పట్టించాలని, ముర్రు పాల లో చాలా పోషక విలువలు ఉంటాయని, అవి పిల్లలకు పటించడం వల్ల పుట్టిన బిడ్డ హెల్దిగా ఉంటారని అన్నారు.తల్లి పాలు బిడ్డ కు శ్రేష్టమైనవి, పాలు తాగడం వల్ల పిల్లలు బలం గా వుంటారని అన్నారు. పుట్టిన గంట లోపు తల్లి బిడ్డకు పాలు పట్టియాలని అన్నారు. పాలు పట్టడం వల్ల తల్లి కి క్యాన్సర్ రాదు అని చెప్పారు. బిడ్డ తల్లి పాలు మాత్రమే ఆరు నెలల వరకు తాగాలి ఎలాంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదు ఆరు నెలలు దాటిన తర్వాత అల్పాహారం ఇస్తూ తల్లి పాలు కూడా పట్టాలి మూడు సంవత్సరాల వరకు అని అన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్ వేనమ్మ, ఆయా పుష్పవతి, టి.ఏ. లక్ష్మణ్,బాలింతలు,గర్భిణులు,తదితరులు, పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్వి నాయకుణ్ణి జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా హేమత్ ముదిరాజ్ కి బి.ఆర్.ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ హేమంత్ ఇటువంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకొని ఉన్నతమైన పదవులు అలంకరించాలి అని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్ కంచె.రవి, రహీమ్,రాఘవేందర్,వజ్రాల.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు మాదిగల బతుకుకు వెలుగు

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**





విద్యా ఉద్యోగ నియామకాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలి. ఉద్యమానికి అండగా ఉన్న అన్ని వర్గాల ప్రజలకు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు . తరతరాలుగా సామాజిక ఆర్థిక రాజకీయ ప్రగతికి దూరమై నలిగిపోయిన మాదిగ బతుకుల్లోకి వెలుగులను తీసుకువచ్చేదిగా నా సుప్రీంకోర్టు తీర్పు మిగిలిపోతుందని కొమ్ము చెన్నయ్య మాదిగ అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇస్తూ ఇచ్చిన తీర్పు పైన హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారంపెద్దమందడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ కొమ్ము విష్ణు మాదిగ ఆధ్వర్యంలో డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున సంబరాలను చేయడం జరిగింది.ఈ సందర్భంగా డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర. మాదిగల మహాత్ముడు మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా మాదిగ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని అన్నారు. అన్యాయం తాత్కాలికంగా గెలిచినా అంతిమంగా న్యాయమే గెలిచి తీరుతుందని, సామాజిక న్యాయమే నిలబడి తీరుతుందని సుప్రీంకోర్టు తీర్పు రుజువు చేసిందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ ప్రజల హృదయాలను సంతోషంతో ముంచెత్తిందని అన్నారు. ఈ తీర్పు వల్ల విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగలు అభివృద్ధి వైపు నడుస్తారని అన్నారు.జస్టిస్ చంద్రచుడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనానికి యావత్తు మాదిగ జాతికి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉద్యమం ముప్పై ఏళ్ల ప్రస్థానానికి చేరుకొని విజయం సాధించడానికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని జాతిని సంఘటితంగా ముందుకి నడిపించిన మంద కృష్ణ మాదిగ తిరుగులేని నాయకత్వమే ప్రధాన కారణమని అన్నారు.ఉద్యమం మొదలైన నాటి నుండి నేటి వరకు ఉద్యమానికి మద్దతు తెలిపి అండగా ఉన్న అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం విద్యా ఉద్యోగ నియామకాలు జరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అవుతుందని చేసిన ప్రకటించిన ఆచరణలో పెట్టి నిబద్ధతను చాటుకోవాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ ఢిల్లీ నుండి తిరిగి వచ్చిన తరువాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నయ్య మాదిగ, శివ మాదిగ, కొమ్ము వెంకటస్వామి మాదిగ ,కొమ్ము తిరుపతయ్య మాదిగ, కొమ్ము వెంకట్ మాదిగ విద్యార్థులు తదితరులు అన్ని పార్టీల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో కాక పుట్టించిన దానం కామెంట్స్

- వాకౌట్ చేసిన బీఆర్ఎస్


**టీ మీడియా, ఆగస్టు2,హైదరాబాద్ బ్యూరో:**



అసెంబ్లీలో ఎమ్మెల్యే దానం నాగేందర్ కామెంట్లు కాక పుట్టించాయి. బీఆర్ఎస్ సభ్యుల్ని ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. చెప్పలేని భాష ఉపయోగించడంతో అటు బీఆర్ఎస్ సభ్యులు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్.. సభా రూల్స్‌కి విరుద్ధంగా ఎవరూ దూషణలకు దిగడం మంచిది కాదన్నారు. దీంతో తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు దానం.తెలంగాణ అసెంబ్లీలో హైదరాబాద్ మహానగరం అభివృద్ధిపై సభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చను ప్రారంభించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి పరుష పదజాలం ఉపయోగించారని ఆ పార్టీ సభ్యులు నిరసనకు దిగారు. దానం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర స్థాయి స్పందించారు. సభలో దానం నాగేందర్ మాట్లాడవద్దంటూ నినాదాలు చేశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏకంగా స్పీకర్ పోడియంవైపు దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. ప్రతిగా దానం కూడా పోడియంవైపు రావడంతో కాంగ్రెస్ సభ్యులు ఆయన్ను వెనక్కి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వకూడదంటూ ఎమ్మెల్యే కేటీఆర్ తోసహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా సభను వాకౌట్ చేసి, బయటకు వెళ్లిపోయారు. మరోవైపు, తాను తప్పుగా మాట్లాడదలేదంటూ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు దానం నాగేందర్. హైదరాబాద్‌పై చర్చ సందర్భంగా తన ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 6 సార్లు గెలిచి అసెంబ్లీకి వచ్చానన్న దానం, తప్పుగా మాట్లాడినట్లు ఉంటే, తన మాటలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదిలావుంటే, దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యల్లో అన్-పార్లమెంటరీ వ్యాఖ్యలు ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ సిజిఎంకు పదోన్నతి

**టీ మీడియా ఆగస్టు 2 గోదావరిఖని ప్రతినిధి:**



రామగుండం ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ లిమిటెడ్ రామగుండం యూనిట్ చీఫ్ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సుధీర్ కుమార్ ఝ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి లభించింది. ఆయనను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఆర్ఎఫ్సిఎల్ హర్యానాలోని పానిపట్ యూనిట్కు బదిలీ చేశారు. సుధీర్ కుమార్ ఝ 2016 ఆగస్టు 1న ఆర్ ఎఫ్ సి ఎల్ లో డీ జీఎం గా, విధుల్లో చేరి జిఎం గా, సిజిఎం గా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి పొందారు. ఆయన స్థానంలో ఆర్ ఎఫ్ సి ఎల్ లో సిజిఎం గా నియమించారు. ఈ మేరకు పదోన్నతి పొంది బదిలీ అయిన ఝ ను ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు సన్మానించి, అభినందించారు.

## గ్రామంలోనే ప్రజా పాలన సవరణలు

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన కడుకుంట్ల గ్రామం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6.గ్యారెంటీలలో భాగంగా 1) కరెంటు 2) 500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి అర్హులైన ఆన్లైన్ తప్పులవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి ఎంపీడీవో ఆఫీస్ కి వెళ్లి సవరణ చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్ ఎంపీడీవో ని సంప్రదించి, ప్రజా పాలన యాప్ ను కడుకుంట్లలోనే సవరణ చేయడానికి గ్రామపంచాయతీలోనే, శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యదర్శి సవరణ చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా కార్యదర్శిని గ్రామస్తులు అభినందించారు.



## తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**టీ మీడియా, ఆగస్టు 02, మహానంది:**
తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని ఎం టి హెచ్ ఓ లక్ష్మీ దేవమ్మ అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలను మించిన ఔషదం లేదని,వ్యాధి నిరోధక శక్తి, ముఖ్యంగా కాల్షియం అధికంగా ఉంటుందని తెలిపారు.ఎలాంటి ద్రవపదార్థాలు తాగించ వద్దని ,బిడ్డకు అవసరమైన విటమిన్స్ , మినరల్స్ తల్లిపాలలో లభిస్తాయన్నారు.బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. 9 నెలల గర్భవతులకు, బాలింతలకు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుధారాణి, ఏం ఎల్ హెచ్ వి సుధామణి, అంగన్వాడి టీచర్ లక్ష్మీనారాయణమ్మ, లక్ష్మీ, శిరీష పాల్గొన్నారు.

## ఎస్సీ. ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ గొప్ప పరిణామం

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**



ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల.ఆంజనేయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి రిజర్వేషన్లు వర్గీకరణ అంశంపై ఎన్నో ఏళ్ల నిరీక్షణకు సుప్రీంకోర్టు ఈ తీర్పుతో తెరదించింది అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఏడుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మసనం తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం కేటాయించాలి. సుప్రీంకోర్టు ఈ తీర్పును పేద వర్గాలకు అండగా నిలవడం కోసం ఇచ్చిన తీర్పుగా వారు వ్యాఖ్యానించారు. వారందరికీ సమన్యాయం విద్యా, ఉద్యోగ, ఉపాధి రాజకీయ ఎదుగుదలకు తోడ్పడుతుందని వారు ఆకాంక్షించారు.

# కుంభకోణాలతో చిక్కుల్లో కాంగ్రెస్..

## పరిస్థితిపై హైకమాండ్ ఆరా

**టి మీడియా, ఆగస్టు 2,బెంగళూరు:**
ముడా స్కాం, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణంతో కర్నాటక కాంగ్రెస్‌లో చిక్కుల్లో పడింది. సీఎం సిద్దరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను ఢిల్లీకి పిలిపించిన హైకమాండ్ పరిస్థితిపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ముడా స్కాంపై సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ నోటీసులు ఇవ్వడంపై కర్నాటక కేబినెట్ చర్చించింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే భూకేటాయింపులు జరిగాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. కర్నాటక కాంగ్రెస్‌లో మళ్లీ కల్లోలం మొదలయ్యింది. కర్నాటక స్కామ్‌లకు కేంద్రబిందువుగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం సిద్దరామయ్య కుటుంబంపై ముడా భూకుంభకోణం ఆరోపణలు రావడంతో పాటు , వాల్మీకి కార్పొరేషన్‌లో వందల కోట్ల స్కాంపై కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్ అయ్యింది. సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ హైకమాండ్ హుటాహుటిన ఢిల్లీకి పిలిపించింది. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు ఇద్దరు నేతలు. కర్నాటకలో సీఎంను మారుస్తారని జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ సీఎం, డిప్యూటీ సీఎంల హస్తిన పర్యటన హాట్‌టాపిక్‌గా మారింది.



### కాంగ్రెస్ అగ్రనేతల ఆరా..

సిద్దరామయ్య, డీకే శివకుమార్‌తో భేటీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, సూర్జేవాలా పాల్గొన్నారు. ప్రతిపక్ష నేతలు ఉద్దేశపూర్వకంగా తమ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని భేటీ సమయంలో సిద్దరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠాన పెద్దలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పడ్డ ఏడాదికే ఇలాంటి అవినీతి ఆరోపణలు రావడంపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

### సీఎం సిద్దరామయ్యకు షాకాజ్ నోటీసు జారీ

ముడా భూముల వివాదంపై సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్ షాకాజ్ నోటీసు జారీ చేయడం సంచలనం రేపింది. ముడా భూములకు సంబంధించి సమాచారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ కార్యాలయం ఆదేశించింది. ముడా స్కాంపై కాంగ్రెస్ కేబినెట్ సమావేశంలో కీలక చర్చ జరిగింది. అయితే కేబినెట్ సమావేశానికి సీఎం సిద్దరామయ్య దూరంగా ఉన్నారు. తన పైనే ఆరోపణలు రావడంతో , ముడా స్కాంపై జరిగే కేబినెట్ సమావేశానికి తాను అధ్యక్షత వహించడం బాగుండదన్న అభిప్రాయాన్ని సిద్దరామయ్య వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అధ్యక్షతన ఈసారి కేబినెట్ సమావేశం జరిగింది.

### సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే ముడా భూకేటాయింపులు

సీఎం సిద్దరామయ్యకు గవర్నర్ నోటీసులు పంపించడంపై కర్నాటక కేబినెట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే ముడా భూకేటాయింపులు చేసిందన్నారు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ముడా చట్టం తీసుకొచ్చిందన్నారు. చట్టం వచ్చిన తరువాతే భూ కేటాయింపులు జరిగాయి. చట్టప్రకారమే ముడా ఆ భూమిని కేటాయించింది. సీఎం సతీమణి ఆ భూమిని కేటాయించాలని కోరలేదని డీకే క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

### బెంగళూరుకు ఢిల్లీ దూతలు

కర్నాటక కాంగ్రెస్‌లో తాజా పరిణామాలను పరిశీలించడానికి ఇద్దరు హైకమాండ్ దూతలు బెంగళూర్‌కు వస్తున్నారు. కేసీ వేణుగోపాల్‌తోపాటు రణదీప్ సూర్జేవాలా శనివారం బెంగళూరు విచ్చేస్తున్నారు. మరోవైపు, ముడా కేసును సీబీఐకి బదిలీ చేయాలని, స్కామ్‌లో భాగమైన సిద్దరామయ్య సీఎం పదవికి రాజీనామా చేయాలంటూ జూలై నెల 25న బీజేపీ నేతలు గవర్నర్‌కు ఓ మెమోరాండమ్‌ను సమర్పించారు. ఈ క్రమంలోనే గవర్నర్.. ముఖ్యమంత్రి స్పందన కోరినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. కాగా, గవర్నర్ పదవిని బీజేపీ రాజకీయంగా వాడుకొంటున్నదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

## పాలనపై రేవంత్ మార్క్...

**(మొదటిపేజీ తరువాయి...)**

2025లోఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: నవంబర్ 2024)టీజీపీఎస్సీ గ్రూప్ %×%-ప్రిలిమ్స్ ఫిబ్రవరి 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: అక్టోబర్ 2024)గెజిటెడ్ స్కేల్ సర్వీసెస్ పోస్టులకు ఏప్రిల్ 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: జనవరి 2025)డి ఎస్ సి పరీక్షలు ఏప్రిల్ 2025లో ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: ఫిబ్రవరి 2025)ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు మే 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: ఫిబ్రవరి 2025)టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) జూన్ 2025లో ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: ఏప్రిల్ 2025)టీజీపీఎస్సీ గ్రూప్ %×%-మెయిన్స్ అక్టోబర్ 2025లో ఉంటాయి (నోటిఫికేషన్ తేదీ: జులై 2025)ఎస్ ఐ సివిల్ పోస్టులకు ఆగస్టు 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: ఏప్రిల్ 2025)పి సిసివిల్ పోస్టులకు ఆగస్టు 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: ఏప్రిల్ 2025)డిగ్రీ కళాశాలల్లో అకడమిక్ పోస్టులకు సెప్టెంబర్ 2025న పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: జూన్ 2025)గవర్నమెంట్ కాలేజీలలో డిగ్రీ లెక్చరర్ పోస్టులకు సెప్టెంబర్ 2025న పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: జూన్ 2025)టీజీపీఎస్సీ గ్రూప్ %××% (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్‌తో సహా) పోస్టులకు అక్టోబర్ 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: మే 2025)టీజీపీఎస్సీ గ్రూప్ %×××% పోస్టులకు నవంబర్ 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: జులై 2025)సింగరేణిలో పలు ఉద్యోగాలకు నవంబర్ 2025లో పరీక్ష ఉంటుంది (నోటిఫికేషన్ తేదీ: జులై 2025)

## తల్లిదండ్రులు ఈఎమ్ఐ కట్టలేదని...

**(మొదటిపేజీ తరువాయి...)**

ప్రకారం సుమారు గత పన్నెండు నెలల నుండి ప్రతినెలా నెలవారీ వాయిదా చెల్లిస్తున్నారు. అయితే జూలై నెలలో కట్టాల్సిన ఏడు వేల రూపాయలు మాత్రం సమయానికి కట్టలేకపోయారు. దీంతో నెలాఖరి రోజు అయిన జూలై 31 వ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో ముగ్గురు ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్స్ అరిగిపాలెంలోనే సన్యాసిరావు ఇంటికి వెళ్లారు. ఈఎమ్ఐ కట్టలేదంటూ సన్యాసిరావు భార్య రాజేశ్వరిని దుర్భాషలాడారు. అనంతరం అక్కడి నుండి షాప్ వద్దకి వెళ్లారు. ఆ షాపులో ఉన్న సన్యాసిరావు కుమారుడైన పదహారేళ్ల మైనర్ బాలుడికి మాయమాటలు చెప్పారు. మీ నాన్న ఎస్ కోటలో ఉన్నాడు, తీసుకు రమ్మన్నాడు, మాతో రమ్మని బాలుడిని తీసుకెళ్లారు. అలా వారితో తీసుకెళ్లి ఎస్ కోట ఫైనాన్స్ ఆఫీస్ గదిలో బంధించారు. అనంతరం బాలుడు తండ్రి సన్యాసిరావుకి ఫోన్ చేసి మీ అబ్బాయిని బంధించామని, మీరు ఈఎమ్ఐ కట్టి తీసుకెళ్ళాలని, లేకపోతే మా దగ్గరే ఉంటాడని కటువుగా చెప్పారు. దీంతో చేసేదిలేక ఫైనాన్స్ కంపెనీ వద్దకు వెళ్లి మా కుమారుడిని వదిలిపెట్టాలని రికవరీ ఏజెంట్స్ ను వేడుకున్నాడు. ఈఎంఐ కడితే తప్ప వదిలేది లేదని తెగేసి చెప్పారు ఏజెంట్స్. దీంతో బాధితుడు సన్యాసిరావు చేసేదిలేక ఎస్పీకి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఎస్ కోటలో ఉన్న తమ సిబ్బందిని అప్రమత్తం చేసి హుటాహుటిన ఫైనాన్స్ కంపెనీ వద్దకు పంపించాడు. అక్కడకు చేరుకున్న పోలీసులు పరిస్థితి గమనించిన బాలుడిని విడిపించారు. అనంతరం బాలుడు తండ్రి ఫిర్యాదు మేరకు రికవరీ ఏజెంట్స్ తోపాటు ఫైనాన్స్ కంపెనీ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. అయితే న్యాయ ప్రక్రియ ఫాలో అవ్వకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దాడులకు దిగుతున్న రికవరీ ఏజెంట్స్ ఆగడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా బుక్కైన ఎస్ఐ

**(మొదటిపేజీ తరువాయి...)**

అధికారులపై కొరడా ఝులిపిస్తున్నారు. తాజాగా వరంగల్ జిల్లాలో మరో ఎస్ఐ లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇందుకు సహకరించిన కానిస్టేబుల్స్ తోసహా ఆ ఎస్ఐని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు.వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్ఔఐ లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. పోలీస్ స్టేషన్ లోనే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా బుక్కయ్యాడు. గూగులోతు వెంకన్న అనే ఎస్ఐ, ఓ కేసు విషయంలో బదావత్ భాస్కర్ అనే వ్యక్తి వద్ద నుండి 40 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇటీవల గుడుంబా తయారీ కోసం ఓ వాహనంలో బెల్లం తరలిస్తున్న క్రమంలో పోలీసులు భాస్కర్ ను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అయితే ఈ కేసు విషయంలో పట్టుబడ్డ వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఎస్ఐ వెంకన్న 70 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. తొలుత 20 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఎస్ఐకి చెల్లించగా, మరో 40 వేల రూపాయల నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ తతంగంలో ముందు నుంచి సహకరించిన ఎస్ఐ డ్రైవర్ సదానందాన్ని సైతం ఏసీబీ అధికారులు అరెస్టు చేసి విచారణ జరుపుతున్నారు.లంచం ఇవ్వడం ఇష్టం లేకే భాస్కర్ అనే బాధితుడు తమను ఆశ్రయించాడని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. అతని ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో ఎస్ఐని అరెస్ట్ చేశామన్నారు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు.



## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న నిరంజన్ రెడ్డి దంపతులు

**టీ మీడియా, ఆగస్టు2, వనపర్తి బ్యూరో :**
18వ శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారిని ఈరోజు మాజీ మంత్రి సింగిరెడ్డి.వాసంతి నిరంజన్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ప్రధాన అర్చకులు, వేదపండితులు వారిచే పూజలు నిర్వహించి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ అధికారులు మాజీమంత్రి సింగిరెడ్డి.వాసంతి నిరంజన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.

## రేవంత్‌తో ఎమ్మెల్యే బండ్ల భేటి

**టీ మీడియా, ఆగస్టు 2, హైదరాబాద్:**
తెలంగాణలో మరోసారి రాజకీయం ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలుసుకున్నారు.. ఆయనతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్, మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులు కూడా ముఖ్యమంత్రి భేటి అయ్యారు.. ఇటీవల బండ్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ను కలిసిన నేపథ్యంలో ఆయన బిఆర్ఎస్ లోకి చేరనున్నట్లు వార్తలు వినవచ్చాయి..అయితే ముఖ్యమంత్రితో భేటి అనంతరం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరుతున్నారని అంటున్నారు%ౌ% అలాగు బండ్ల అసంతృప్తిని చల్లార్చేందుకు రంగంలోకి దిగిన మంత్రి జూపల్లి గురువారం నాడు బండ్ల ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే ఆయన బండ్ల నేడు రేవంత్ ను కలిశారు..



## నంద్యాల జిల్లాలో ఘోర ప్రమాదం

- భారీ వర్షాలకు నానిన పైకప్పు
- ఇంటిల్లిపాదిని మింగేసిన మృత్యువు

**టీ మీడియా, ఆగస్టు 2,చాగలమర్రి (నంద్యాల జిల్లా):**
నంద్యాల జిల్లాలో ఓ విషాద ఘటన జనం గుండెల్ని పిండేసింది. ఆదమరచి నిద్ర పోతున్న ఓ కుటుంబంలోని నలుగురిని మృత్యువు మింగేసింది. పొద్దు పొడవగానే ఓ కుటుంబం ఇంటి మిద్దె కింద సమాధి కావటంలో ఆ ఊరు గొల్లుమంది. ఈ దుర్ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు పొగిలి పొగిలి కన్నీరు మున్నీరు అయ్యారు. సభ్య సమాజాన్ని కదలించిన ఈ ఘటన నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో చోటు చేసుకుంది. ఇటీవలి కురిసిన వర్షాలతో ఇంటి మట్టి మిద్దె నానిపోయింది. గురువారం అర్ధరాత్రి ఈ మట్టి మిద్దె అకస్మాత్తుగా కూలిపోయింది. అప్పటికే గాఢ నిద్రలోని నలుగురు కుటుంబ సభ్యులు మట్టి మిదె కింద నలిగి సజీవ సమాధి అయ్యారు.



**నిద్రలోనే కన్నుమూశారు..**
ఊరంతా అర్ధరాత్రి ఆదమరచి నిద్దరోతున్న తరుణంలో ఈ పేద కుటుంబాన్ని మృత్యువు కాటేసింది. ఒక్కసారిగా ఇంటి మట్టి మిద్దె కూలిపోయినా.. ఆ శబ్దం ఊరి జనానికి వినపడలేదు. శుక్రవారం తెల్లవారు జామున ఇల్లు వాకిలి ఊడ్చే ఇరుగు పొరుగు మహిళలు కుప్ప కూలిన మట్టిమిద్దెను గమనించారు. ఒక్కసారిగా గొల్లుమన్నారు. ఊరు ఊరంతా ఉలిక్కిపడింది. ప్రమాద స్థలికి చిన్నాపెద్ద చేరుకున్నారు. వెంటనే శిథిలాలను తొలగించారు. మట్టి మిద్దె శిథిలాల కింద దంపతులు గురుశేఖర్ రెడ్డి (45), దస్తగిరమ్మ (38), ఇద్దరు కుమార్తెలు పవిత్ర (16), గురులక్ష్మి (10) మృతదేహాలను చూసి అల్లాడిపోయారు. అయిదుగురు సభ్యులున్న కుటుంబంలో నలుగురు మరణించడతో ఆ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. బంధువులు, కుటుంబ సభ్యులు రోదనలతో గ్రామమంతా కన్నీరుపెట్టింది. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం

- అభినందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ ర్యాంక్ ప్రతిభ కనబరిచి ప్రస్తుతం ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ఆత్మకూర్ ప్రాంతంలోని తెలుగు గేరికి చెందిన వాకిటి కుమార్ ముదిరాజ్ నేడు తన జన్మదిన సందర్భంగా స్వచ్ఛందంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నేడు రక్త దానం చేయడం జరిగింది. వాకిటి కుమార్ ముదిరాజ్ రక్తదానం చేయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమంలో కూడా చురుకుగా పాల్గొంటూ చదువుల్లోనూ, సామాజిక సేవలోను చురుకుగా పాల్గొంటూ అందరి చేత పట్టణంలో ప్రశంసలు పొందుతున్నాడు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన కుమారును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ మురళీధర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్, సహాయ కార్యదర్శి గున్నూరు యాదగిరి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి తెలుగు తిరుమలేష్, జిల్లా సభ్యులు శ్యామ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల్యాబ్ టెక్నీషియన్ ,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వాకిటి కుమార్ ముదిరాజ్ సేవా గుణానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## జిల్లా కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 2 ,చిన్నంబావి:**
చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, కలెక్టర్ ఆదర్శ్ సురభి,తో మాట్లాడుతూ వెల్టూరు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం కల్పించినందుకు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడినందుకు,కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపిక గా వెల్టూర్ పాఠశాల మెమోంటను కలెక్టర్ ఆదర్శ్ సురభి, కి అందజేశారు.ఈ కార్యక్రమం లో కళ్యాణ్ రావు, తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మేందర్, అరుణ్, గంగాధర్, నవీన్ నాయుడు, ప్రతాప్, మహేష్ , రాజశేఖర్, తదితరులు, పాల్గొన్నారు.






## అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం పాలసీ

- అధ్యయనానికి అధికారులతో కమిటీ

**టీ మీడియా, ఆగస్టు 2,అమరావతి:**
నూతన మద్యం పాలసీ రూపకల్పనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త విధానం రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం ప్రకటించారు. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం అధికారులతో కూడిన నాలుగు బృందాలను ఏర్పాటు చేసింది ఏపీ సర్కార్. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, మద్యం షాపులు, బార్లు, లిక్కర్ ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ బృందాలు అధ్యయనం చేయనున్నాయి.అలాగే అక్రమ మద్యం నివారణ, డ్రగ్ కంట్రోల్‌పై కూడా అధికారుల బృందం అధ్యయనం చేయనుంది. ట్రాక్ అండ్ ట్రేస్, డీఅడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాల పైనా దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి బృందాలు నివేదిక ఇవ్వనున్నాయి. ఆగస్ట్ 12వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశించింది. అక్టోబరు 1 నుంచి కొత్త ఎక్సైజ్ విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది



## ఉన్నతమైన పదవులు అలంకరించాలి

- బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా హేమత్ ముదిరాజ్ కి బి.ఆర్.ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ హేమంత్ ఇటువంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకొని ఉన్నతమైన పదవులు అలంకరించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో రహీం కంచరవి, గంధం పరంజ్యోతి పాల్గొన్నారు.

## మాజీ ఎమెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్

**టీ మీడియా, ఆగస్టు 2,విజయవాడ :**
గన్నవరం మాజీ ఎమెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేశారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసుకు సంబంధించి వంశీ ఏ 71 గా ఉన్నారు. వంశీ ని అరెస్ట్ చేసి గన్నవరం పిఎస్ కు తరలించారు. హైదరాబాద్ నుండి గన్నవరానికి వెళుతుండగా వంశి వాహనాన్ని ఏపి పోలీసులు వెంబడించి, గన్నవరం లోని అతని ఇంటి వద్ద అరెస్ట్ చేశారు.





## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**టీ మీడియా, ఆగస్టు 2, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ని కేడిఅర్ 32వ వార్డులో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎక్కువగా మోరీల ముందర గడ్డి మొక్కలు పిచ్చి మొక్కలు టెంకాయ చిప్పలు వర్షపు నీరు చేరి డెంగు మలేరియా బారిన పడకుండగా ఇంటి ముందర ఇంటి వెనకాల శుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అదేవిధంగా వైర్ల కింద చెట్ల కొమ్మలు మున్సిపాలిటీ జెసిపి సహాయముతో తీసివేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ , ఎలక్ట్రిసిటీ లైన్మెన్ శేఖర్, ఆశా కార్యకర్త శ్యామల, ఆర్పి లక్ష్మి, కామాటి కొండల్ జవాన్ మన్యం, వార్డు ప్రజలు బైక్ అమర్, ధర్మారెడ్డి, భగవంతు, సామెల్ వార్డు మహిళలు పాల్గొన్నారు.